క్లుప్తంగా

అర్ధరాత్రి వంటావార్పుతో నిరసన



వంటావార్పు కార్యక్రమంలో పాల్గొన్న రైతు కూలీలు, నాయకులు

దుమ్ముగూడెం: రైతులు, కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ యలమంచి సీతారామయ్య భవనంలో బుధవారం అర్ధ రాత్రి జన జాగరణ వంటావార్పు కార్యక్రమాన్ని రైతుసంఘం ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షుడు యలమంచి వంశీకృష్ణ మాట్లాడుతూ.. కార్మికుల చట్టాలు, హక్కులను కాలరాస్తున్న కేంద్ర ప్రభుత్వాన్ని లౌకిక, తత్వవాదులందరూ ఐక్యమై గద్దె దించాలని నరేంద్ర మోదీ ప్రభుత్వాన్ని గద్దె దింపాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి మర్మం చంద్రయ్య, రైతు సంఘం జిల్లా నాయకులు యలమంచి శ్రీనుబాబు, మర్మం సమ్మక్క, బోల్లి సత్యనారాయణ ,కాక కృష్ణ, వీర్రాజు, కల్లూరి దేవి, శ్రీను, ధర్మయ్య ముత్యాలరావు తదితరులు పాల్గొన్నారు.

నిర్మాణాన్ని అడ్డుకున్న గ్రామస్తులు

దమ్మపేట: మండల పరిధిలోని నాచారం గ్రామపంచాయతీ భవనం నిర్మాణాన్ని గురువారం గ్రామస్తులు అడ్డుకున్నారు. రూ.24లక్షల ఉపాధి హామీ నిధులతో చేపడుతున్న ఈ నిర్మాణంలో నాణ్యమైన కంకర, ఇసుక వాడటంలేదని స్థానికులు అడ్డకుని, డీఈఈ శ్రీధర్‌కు ఫిర్యాదు చేశారు.

మొక్కలు నాటిన 'రోటరీ క్లబ్'

భద్రాచలంఅర్బన్: పట్టణంలోని సెయింట్ పాల్స్ స్కూల్‌లో గురువారం రోటరీ క్లబ్ భద్రాచలం ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ ఆఫ్ భద్రాచలం అధ్యక్షుడు బాలాజీ మాట్లాడుతూ.. నిత్యం పర్యావరణ పరిరక్షణ తమ వంతు ప్రయత్నం చేస్తున్నామన్నారు. కార్యక్రమాలలో ప్రోగ్రాం చైర్మన్ పాస్ట్ ప్రెసిడెంట్ అబ్రహం,సెక్రటరీ విద్యాసాగర్, కోశాధికారి శ్రీనివాస్, పాస్ట్ ప్రెసిడెంట్లు యశోద రాంబాబు ,రఫీ, మధు అజయ్ కుమార్, వసంతరావు సభ్యులు చలపతి, వైస్ ప్రెసిడెంట్ అజీమ్, శేషుకుమార్, రామకృష్ణ, భద్రం, సీతా రామరాజు తదితరులు పాల్గొన్నారు.

సీఎం సభకు తరలిన కాంగ్రెస్ శ్రేణులు

అశ్వారావుపేటరూరల్: రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటనకు గురువారం మండలం నుంచి కాంగ్రెస్ నాయకులు, ముఖ్య కార్యకర్తలు, శ్రేణులు తరలి వెళ్లారు. ములకలపల్లి మండలం పూసుగూడెంలోని సీతారామ ప్రాజెక్టు ప్రారంభానికి అశ్వారావుపేట పార్టీ నాయకులు మొగళ్లపు చెన్నకేశవరావు, జ్యేష్ఠ సత్యనారాయణ చౌదరి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వాహనాల్లో పలు గ్రామాల నుంచి పార్టీ కార్యకర్తలు వెళ్లారు.

డెంగీ బాధితుడికి రక్తదానం

దుమ్ముగూడెం: మండలంలోని కే లక్ష్మీపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా మాజీ చైర్మన్ కనుబుద్ది ఓ డెంగీ బాధితుడికి రక్తదానం చేశారు. చర్ల మండలం గన్నవరం కాలనీకి చెందిన వెట్టి కృష్ణ డెంగ్యూ జ్వరంతో గురువారం ఉదయం భద్రాచలం లో ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో జాయిన్ అయ్యాడు. జ్వరం అధికంగా ఉండటంతో పాటు ప్లేట్లెట్స్ 19 వేలకు చేరుకోవడంతో అత్యవసరంగా ప్లేట్లెట్స్ ఎక్కించాలని డాక్టర్స్ సూచించారు. వెంటనే వారి బంధువుల ద్వారా విషయం తెలుసుకున్న కనుబుద్ధి దేవా స్పందించి.. భద్రాచలం రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ వద్ద రక్తం అందించారు. ఈ సందర్భంగా దేవాను పలువురు అభినందించారు.

సాయినాథుడికి ప్రత్యేక పూజలు

మణుగూరురూరల్: మండలంలోని సాయినగర్‌లో ఉన్న షిరిడి సాయిబాబా ఆలయంలో గురువారం సందర్భంగా సాయినాథుడికి ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు నిర్వహించారు. పట్టణ ప్రముఖులు ఊట్కూరు సత్యానారాయణ-శివకామేశ్వరి దంపతులు, వారి కుమారుడు జశ్వంత్ శ్రీరామ్-నవ్య దంపతులు, స్వప్న, చరణ్ శ్రీరామ్‌లు ఆలయంలోని సాయినాథుడిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం అన్నదాతలను ఆలయకమిటీ సభ్యులు శాలువాతో సన్మానించి జ్ఞాపిక అందజేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు దోసపాటి నాగేశ్వరరావు, సీహెచ్.బాలకేశవరావు, అర్చకులు పవన్ కుమార్ వర్మ, గుమస్తా వెంకన్న, సాయి సేవకులు, భక్తులు పాల్గొన్నారు.

మువ్వన్నెల రెపరెపలు




భద్రాచలంఅర్బన్: జాతీయ జెండాకు సెల్యూట్ చేస్తున్న ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ వెంకటేశ్వర్లు

78వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని వాడవాడలా ఘనంగా నిర్వహించారు. అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో, పాఠశాలలు, ప్రధాన కూడళ్లలో జాతీయజెండాను ఎగురవేసి జెండాకు సెల్యూట్ చేశారు. విద్యార్థులు జాతీయ జెండాలతో ర్యాలీలు, ప్రదర్శనలు చేశారు. స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణతో అందరినీ ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ.. ఎందరో స్వతంత్ర్య సమరయోధుల త్యాగ ఫలితంగానే అందరమూ హక్కులు పొందగలుగుతున్నామని, చట్టాలను అందుకోగలుగుతున్నామని అన్నారు.

– సాక్షి నెట్‌వర్క్



అశ్వారావుపేటరూరల్: రామన్నగూడెం పాఠశాలలో జెండాకు సెల్యూట్ చేస్తున్న విద్యార్థులు



అశ్వారావుపేటరూరల్: మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినుల ప్రదర్శన



చర్ల: కలివేరులోని సీఆర్‌పీఎఫ్ 151 బెటాలియన్ క్యాంపు కార్యాలయంలో పతాకావిష్కరణ..



మణుగూరురూరల్: జాతీయ పతాకాన్ని ఎగురవేస్తున్న మెజిస్ట్రేట్ సూరిరెడ్డి



అశ్వారావుపేట: దమ్మపేట కోర్టులో..



మణుగూరురూరల్: శాంతి కపోతాలు ఎగురవేస్తున్న తహసీల్దార్ రాఘవరెడ్డి



మణుగూరుటౌన్: జెండాకు సెల్యూట్ చేస్తున్న ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



భద్రాచలం: గాంధీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న తెల్లం వెంకట్రావు



అశ్వారావుపేట: క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే జారే ఆదినారాయణ



అశ్వారావుపేటరూరల్: జాతీయ నేతల వేషధారణలో చిన్నారులు..



అశ్వారావుపేట వ్యవసాయ కళాశాలలో స్వాతంత్ర్య దినోత్సవం..



మణుగూరురూరల్: త్రివర్ణ పతాకానికి వందనం చేస్తున్న మాజీ ఎమ్మెల్యే రేగా, నాయకులు



బూర్గంపాడు: తహసీల్దార్ కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవం..



చండ్రుగొండ, అశ్వారావుపేటల్లో భరతమాత వేషధారణలో చిన్నారులు..



భద్రాచలం: సీఆర్‌ఓ కార్యాలయంలోని వేడుకల్లో రామాలయ ఈఓ రమాదేవి



బూర్గంపాడు: కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవం..



పినపాక: జెండా ఆవిష్కరిస్తున్న తహసీల్దార్ సూర్యనారాయణ



భద్రాచలంఅర్బన్: పాఠశాలలో కార్యక్రమానికి తండ్రితో కలిసి వెళ్తున్న చిన్నారులు..



అన్నపురెడ్డిపల్లి: జాతీయ జెండాకు వందనం చేస్తున్న తహసీల్దార్ జగదీశ్వర్ ప్రసాద్



చండ్రుగొండ: ఎంపీడీఓ కార్యాలయంలో అభివాదం చేస్తున్న అధికారులు, నాయకులు



భద్రాచలం: మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్ కిషన్‌రావు ఆధ్వర్యంలో..



గుండాల: ఆళ్లపల్లి పోలీస్ స్టేషన్‌లో..



భద్రాచలంటౌన్: లిటిల్ ఫ్లవర్స్ పాఠశాలలో జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న రమేష్ బాబు



మణుగూరుటౌన్: చీరలు పంపిణీ చేస్తున్న వాసవీ క్లబ్ బాధ్యులు



గుండాల: ఎంపీడీఓ సత్యనారాయణ ఆధ్వర్యంలో..



దుమ్ముగూడెం: తహసీల్దార్ అశోక్‌కుమార్‌తో రెవెన్యూ ఉద్యోగులు



కరకగూడెం: ఆయుర్వేద వైద్యశాలలో జెండా ఎగురవేస్తున్న వైద్యాధికారి కుమార స్వామి



మణుగూరుటౌన్: మాంటిస్సోరి స్కూల్‌లో..



చర్లరూరల్: శాఖా గ్రంథాలయంలో జాతీయ జెండాను ఎగురవేసిన లైబ్రేరియన్ వంశీకృష్ణ



ములకలపల్లి: సరస్వతీ శిశుమందిర్ ఆధ్వర్యంలో ప్రదర్శన చేస్తున్న దృశ్యం



మణుగూరుటౌన్: ఎక్సలెంట్ పాఠశాలలో విద్యార్థులకు బహుమతుల పంపిణీ



భద్రాచలంఅర్బన్: ఐఎంఏ ఆధ్వర్యాన స్వాతంత్ర్య దినోత్సవంలో వైద్యులు

రామాలయ విశ్రాంత ఉద్యోగి మృతి

భద్రాచలం: భద్రాచలం సీతారామ చంద్రస్వామి దేవస్థానం విశ్రాంత ఉద్యోగి ప్రభాకర్ రావు (66) గురువారం మృతి చెందారు. గతంలో రామాలయంలో ఏఈఓ, సీనియర్ అసిస్టెంట్‌గా పలు హోదాలలో ప్రభాకర్ పనిచేశారు.

రిటైర్డ్ అనంతరం తన కుమార్తె వద్ద ఏపీలోని అనంతరం జిల్లా హిందూపురంలో ఉంటున్నారు. ఈ క్రమంలో గురువారం నిద్రలోనే గుండెపోటుతో మరణించినట్లుగా ఆలయ వర్గాలకు సమాచారం అందింది. దీంతో దేవస్థానం తరుపున.. లాంఛనాలను అందజేసేందుకు ఈఓ సిబ్బందిని పంపారు. కాగా అత్యంత సౌమ్యుడుగా పేరొందిన ప్రభాకర్ మృతి పట్ల ఈవో రమాదేవి, అధికారులు, సిబ్బంది, స్థానికులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఏడాది క్రితమే అతని భార్య అనారోగ్యంతో మృతి చెందింది.

సీఎం పర్యటనలో నిరసన



సీపీఎం నాయకులను అదుపులోకి తీసుకుంటున్న పోలీసులు

ములకలపల్లి: సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా పంప్‌హౌస్-2 ప్రారంభోత్సవ కార్యక్రమంలో ప్రశాంతంగా సాగింది అనుకుంటున్న తరుణంలో కమ్యూనిస్టుల నిరసన అధికారులను అయోమయానికి గురిచేసింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కార్యక్రమం ముగించుకుని హెలికాప్టర్‌లో వైరాకు బయలుదేరి వెళుతున్న సమయాన సీపీఎం, సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్, న్యూడెమోక్రసీ పార్టీలు, వాటి అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో రాస్తారోకో చేపట్టారు. ఆర్చీ వద్ద రోడ్డుపై బైఠాయించి, సీఎం.. డౌన్ .. డౌన్ అంటూ నినాదాలు చేశారు. ప్రాజెక్ట్ నిర్మాణంలో భూములను కోల్పోయిన భద్రాద్రి జిల్లా వాసుల పంట పొలాలకు గోదారి నీళ్లిచ్చాకే బయటి ప్రాంతాలకు తరలించాలని వారు డిమాండ్ చేశారు. ఈ క్రమంలో పోలీసులు ఆయా పార్టీల నాయకులను అరెస్ట్ చేశారు. పోలీస్ వాహనం ఎక్కించి, ములకలపల్లి స్టేషన్‌కు తరలించారు. సీపీఎం మండల కార్యదర్శి ముదిగొండ రాంబాబు, ఊకంటి రవికుమార్, గౌరి నాగేశ్వరరావు నిమ్మల మధు, సామిని, ప్రజాపంథా బాధ్యులు కల్లూరి కిషోర్, న్యూడెమోక్రసీ తదితర నాయకులు అరెస్టయిన వారిలో ఉన్నారు. అదేవిధంగా సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు అన్నవరపు సత్యనారాయణ, మాస్‌లైన్ జిల్లా నాయకులు నిమ్మల రాంబాబును పోలీసులు ముందస్తు అరెస్ట్ చేశారు. పాల్వంచ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అక్రమ అరెస్ట్‌లను సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు నూపా భాస్కర్ ఒక ప్రకటనలో ఖండించారు.

పాఠశాలకు వితరణ

అశ్వారావుపేటరూరల్: మండలంలోని నందిపాడు గ్రామం ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలకు అశ్వారావుపేట లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో పోర్టబుల్ స్పీకర్‌ను వితరణగా అందించారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షులు దూపకుంట్ల దుర్గారావు మాట్లాడుతూ.. నందిపాడు గ్రామానికి చెందిన శీమకుర్తి ఉమామహేశ్వరరావు ఆర్థిక సాయంతో స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకోని స్పీకర్‌ను అందించామన్నారు. అనంతరం విద్యార్థులకు వివిధ రకాల ఆటల పోటీలు నిర్వహించి, బహుమతులు అందించారు. కార్యక్రమంలో కేసెట్టి ప్రసాద్, హెచ్‌ఎం కృష్ణారావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సమస్యలపై ప్రశ్నిస్తే అరెస్టులా?



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ జెడ్పీటీసీ నర్సింహారావు

మణుగూరురూరల్: ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తే అక్రమ అరెస్టులు చేయడం సరికాదని మణుగూరు మాజీ జెడ్పిటిసి పోశం నర్సింహారావు అన్నారు. గురువారం స్థానిక బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. జిల్లా రైతులకు సీతారామ ప్రాజెక్ట్ ద్వారా సాగునీరు అందించాలని అడిగేందుకు వైరా పూసగూడకు వెళ్తున్న బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, పినపాక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు, ఇల్లెందు మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ, జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్ దిండిగాల రాజేందర్‌లను అరెస్టు చేయడం దుర్మార్గమన్నారు. వెంటనే వారిని భేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ముత్యం బాబు, పట్టణ అధ్యక్షుడు అడపా అప్పారావు, మండల మహిళా అధ్యక్షురాలు పాకాల రమాదేవి, మాజీ ఎంపీటీసీ మేకల రవి, మాజీ సర్పంచ్ ఏనిక ప్రసాద్, నాయకులు కమ్మంపాటి శ్రీను పాల్గొన్నారు.

ఆస్పత్రిలో పేరుకుపోయిన చెత్త

భద్రాచలంఅర్బన్: భద్రాచలం ఏరియా ఆస్పత్రిలో కాంట్రాక్టు పద్ధతిలో విధులు నిర్వహించే కార్మికులకు మూడు నెలలుగా జీతాలు అందకపోవడంతో గడిచిన రెండు రోజులుగా సమ్మె బాట పట్టారు. దీంతో భద్రాచలం ఏరియా ఆస్పత్రిలోని వార్డుల్లో పారిశుద్ధ నిర్వహణ పనులు నిలిచిపోయాయి. ఎక్కడి చెత్త అక్కడే పేరుకుపోయింది. దుర్గంధంతో ఆసుపత్రి వార్డులు కంపు కొడుతున్నాయి. అసలే వర్షాకాలం, ఇప్పటికే సీజనల్ వ్యాధులు ప్రబలి ప్రజలు ఆస్పత్రుల పాలయ్యారు. అలాంటిది ఆస్పత్రిలోనే ఇలాంటి పరిస్థితి ఉంటే ఆరోగ్య ఏమవుతుందని చికిత్స పొందుతున్న వారు, వారి కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతున్నారు. ఆస్పత్రి అధికారులు స్పందించి ఈ సమస్యకు పరిష్కారం చూపాలని వారు కోరుకుంటున్నారు.



భద్రాచలం ఏరియా ఆస్పత్రిలోని ఓ వార్డులో చెత్తతో నిండిపోయిన బుట్ట